# వైద్య నారాయణం

NARAYANA SPECIALITY HOSPITAL



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 11 / జూన్ - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



## "శతాయుష్మాన్ భవ"

### సృజన శీలురు... మా భాగ్య ప్రధాతలు

### గౌ॥ శ్రీ పొంగూరు నారాయణ గారికి జన్మదిన శుభాకాంక్షలు

నారాయణ వైద్య విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ డా॥ పొంగూరు నారాయణ గారి 64వ జన్మదినోత్సవం నారాయణ వైద్యశాలలో సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్.సతీష్ కుమార్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి ల ఆధ్వర్యంలో సిబ్బంది రక్తదాన కార్యక్రమం చేపట్టారు.

నారాయణ హాస్పిటల్ మరియు నర్సింగ్ కళాశాల సిబ్బంది రక్తదానము చేశారు. అనంతరం బారీ కేక్‌ను కట్ చేసి నారాయణ గారికి టెలిఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా॥ నారాయణ గారు టెలిఫోన్ ద్వారా సందేశమిస్తూ నారాయణ సంస్థలు అగ్రగామిగా నిలవడానికి సిబ్బంది కృషే కారణమన్నారు. నారాయణ సిబ్బంది మొత్తం తన కుటుంబ సభ్యులని, అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన సిబ్బందికి నారాయణ వైద్య విద్యాసంస్థల కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ గారు ప్రశంశాపత్రాలు అందజేశారు. నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ సూర్యప్రకాష్ గారు, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥వై.వి ప్రభాకర్ గారు, హెచ్.ఆర్ మేనేజర్ శ్రీనివాస్ గారు, సీఎఫ్ఓ జి.సురేష్ గారు, ఏజీఎం భాస్కర్‌రెడ్డి గార్ల తోపాటు హాస్పిటల్‌లోని అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది రక్తదానం చేశారు. ముఖ్యంగా మహిళా సిబ్బంది అధికంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం.




నారాయణ వైద్య విద్యాసంస్థలలో ఘనంగా జరిగిన డా॥ పొంగూరు నారాయణ గారి జన్మదిన వేడుకలు



## ఫిట్స్ (మూర్ఛ) తో పడిపోవద్దు ఇపుడు సమగ్ర చికిత్స వుంది

- ❖ మూర్ఛ వ్యాధికి ఆధునికు శస్త్ర చికిత్సను ఆవిష్కరించిన "నారాయణ"
- ❖ ఉచిత వైద్యసేవలు మూర్ఛ వ్యాధి గ్రస్తులకు మాత్రమే.
- ❖ జులై 4 నుండి ఆగష్టు 3 వరకు ఉచితవైద్యం పొందే వీలు.



వైద్యరంగంలో ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలను ఆవిష్కరించే 'నారాయణ హాస్పిటల్', ఇప్పుడు మూర్ఛ వ్యాధికి ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం చుట్టింది.

మూర్ఛవ్యాధిగ్రస్తులు చాలామంది సమాజంలో స్వేచ్ఛగా తిరగలేక మానసికంగా కుంగి పోతుంటారు. కారణం మూర్ఛవ్యాధి సమయం, సందర్భం మరియు ముందస్తు హెచ్చరికలు లేకుండా హఠాత్తుగా వస్తుంది. ఈ సమస్యను సమూలంగా రూపుమాపే సరికొత్త వైద్యవిధానం "నారాయణ న్యూరాలజీ" విభాగంలో ప్రారంభించడం జరిగింది. చికిత్స అనంతరం మూర్ఛ వ్యాధి గ్రస్తులు స్వేచ్ఛగా సమాజంలో తమ జీవితాన్ని కొనసాగించవచ్చు.

**ఈ క్రింది లక్షణాలతో బాధపడేవారు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే మంచిది :**

1. కాలు, చేయి, శరీరంలో
   అనుకోని కదలికలు రావడం, అనుకోకుండా స్పృహతప్పి పోవడం.
2. జ్ఞాపకశక్తి సరిగా లేకపోవడం.
3. శరీరంలో ఏ భాగంలోనైనా మొద్దుబారినట్లు, జివ్వుమని లాగుతున్నట్లు ఉండడం.

**ఉచిత వైద్యసేవలు (మూర్ఛవ్యాధిగ్రస్తులకు మాత్రమే)**

- ❖ న్యూరాలజిస్ట్ కన్సల్టేషన్‌తోపాటు అవసరమైన వారికి MRI*, EEG* వంటి పరీక్షలు ఉచితంగా చేయబడును.
- ❖ వ్యాధి నిర్ధారణ అయినవారికి డా॥ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ / EHS ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు.

2వ పేజీలో... అల్జీమర్స్ వ్యాధి పై అవగాహన
3వ పేజీలో... గ్రహణ శక్తి వినిపిస్తుందా... లేదా...?
4వ పేజీలో... వైద్యాచార్య మీ మేలెన్నడు మరువం సార్...
5వ పేజీలో... ప్రశ్నా - సమాదానం బి.పి. ఉందాండీ...?
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

## అల్జీమర్స్ వ్యాధి పై అవగాహన

# గుర్తుకొస్తున్నాయా...! లేదా...?




"కొన్ని సమయాల్లో మతిమరుపు అనేది కూడా వరమౌతుందని అదే మరో సందర్భంలో శాపమౌతుందంటారు. వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ వ్యాధి కారణంగా వ్యక్తులు చిన్ననాటి విషయాలను మాత్రమే గుర్తుంచుకోగలుగుతారు. అల్జీమర్స్ ఉన్న రోగులు తమ జీవితంలోని తాజా పరిణామాలను, వ్యక్తులను మరచిపోతారు. ఫలితంగా తమ దైనందిన విధుల నిర్వహణలోనూ వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇతరులతో కమ్యూనికేషన్ జరపడం వారికి కష్టసాధ్యమౌతుంది. అల్జీమర్స్‌కు అడ్డుకట్ట వేయాలంటే ఒత్తిడిని నివారించడమే పరిష్కారమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు."



**డా॥ ఎస్.ఎస్. సంపత్ కుమార్**
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
న్యూరాలజి విభాగం

జీవితచరమాంకంలో ప్రశాంత జీవనం గడపాల్సిన ఎందరో వృద్ధులు తమకు సోకిన అల్జీమర్స్ వ్యాధితో, మతిమరుపు సమస్యతో సతమత మవుతున్నారు. అల్జీమర్స్ వ్యాధిని గుర్తించి,చికిత్స చేయడమే కాదు... వారికి, వారి సంరక్షకులకు కౌన్సిలింగ్ అందించడంతోపాటు వివిధ సూచనలు అందించడం చాలా ముఖ్యం.

**లక్షణాలు :**

అల్జీమర్స్‌తో బాధపడే వారు విలక్షణంగా ఉంటారు. వృద్ధాప్యం మీద పడే కొద్దీ మతిమరుపు పెరుగుతుంది. ఈ వ్యాధి ఉన్న వారికి కుటుంబ సభ్యుల పేర్లు కూడా గుర్తుండవు. పొయ్యి మీద ఏదన్నా పెట్టి మర్చిపోతారు. భోజనం చేశామో లేదో గుర్తుండదు.

**చికిత్స :**

వృద్ధాప్యంలో తీవ్ర మతిమరుపును, తికమకను తెచ్చిపెట్టే అల్జీమర్స్ రోజూవారీ పనులను బాగా దెబ్బతీస్తుంది. ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నివారించుకునే వీలుంటుంది. అల్జీమర్స్ వ్యాధితో బాధపడే వారు వైద్యుని సంప్రదించి వారి సూచనలతో చికిత్స తీసుకుంటూ వారు సూచించిన ఆహార నియమాలను పాటించడం వంటివి చేయాలి. వ్యాయామం వలన అల్జీమర్స్ ముప్పు తగ్గుతుంది. మెదడుకు రక్తసరఫరా బాగా జరుగుతుంది. దీంతో కొత్త మెదడు కణాలు అభివృద్ధి చెందే ప్రక్రియ కూడా ప్రేరేపితమవుతుంది. మెదడుకు మేత పెట్టే చిక్కు సమస్యలను పరిష్కరించటం, పదకేళీలు పూరించటం, చదరంగం ఆడటం



వంటివి చేయాలి. మెదడులోని కణాలు చురుకుగా ఉండేలా చేస్తున్న కొద్దీ ఆరోగ్యకరమైన కణాలు సజీవంగా ఉంటాయి. రోజూ ధ్యానం మెదడు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. తగినంత నిద్రపోవాలి, ఇది మెదడును తాజాగా ఉంచుతుంది. శరీరానికి, మనసుకు విశ్రాంతి కలిగిస్తుంది. మద్యం, పొగతాగే అలవాట్లకు దూరంగా ఉండాలి.

**మెదడుకు ప్రధాన వ్యాయామాలు :**

మెమొరీ గేమ్... చాలా మంది వ్యక్తులు పెద్ద వయస్సు వచ్చిందంటే అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతుంటారు. వయసుతోపాటు మెమొరీ తగ్గటం సహజంగా వచ్చేస్తుంది. కనుక ప్రధానంగా మీ మెదడుకు పని కల్పిస్తూ ఉండాలి. మీ స్కూలు తోటి విద్యార్థుల పేర్లను మరో మారు జ్ఞాపకం చేసుకోండి. ఈ వ్యాయామం మీరు ఖాళీగా ఉన్నపుడు, ఏదైనా ప్రయాణం చేస్తున్నపుడు లేదా కాఫీ బ్రేక్‌లో చేయవచ్చు.

**విచక్షణ..** మనం విచక్షణగా వ్యవహరించి బ్రెయిన్‌కు వ్యాయామం కల్పించాలి. చాలా సార్లు మనం మనకు తెలియకుండానే విచక్షణ చూపుతాం. కనుక ప్రతి పని మీరు కొంత లాజిక్‌తో చేయాలి. అందుకు గాను కొంత రాజకీయాల వంటివి పట్టించుకోవాలి. వాటిపై చర్చలు చేయాలి, నిర్ణయాలకు రావాలి ఇందు వలన మెదడు కొంచెం పదునెక్కుతుంది. శ్రద్ధపెట్టడం.. గతంలో మీరు మీ స్కూల్ టీచర్‌కు తరగతి గదిలో చూపిన శ్రద్ధ నేడు ఆఫీసులో చూపుతున్నారా ? చూపలేరు. వయసుతోపాటు మీకు శ్రద్ధ కూడా తగ్గుతుంది. ఆందోళనగా ఉంటారు. మీ శ్రద్ధను మెరుగు పరుచుకోవడానికి మీతో సంభాషణ జరిపే వారి మాటలను శ్రద్ధగా వినండి అది మీలోని శ్రద్ధను మెరుగు పరుస్తుంది. పజిల్స్ చేయటం, పిక్చర్ పజిల్స్, సుడోకు వంటివి మెదడుకు మంచి వ్యాయామాలు.

# మీ మేలెన్నడు మరువం సార్...

స్పందన...



**డా॥ గోకుల్ కృష్ణన్**
నియోనెటాలజిస్ట్
చిన్నపిల్లల విభాగం
నారాయణ హాస్పిటల్

నెల్లూరు నగరానికి చెందిన సుజిత(33) అనే మహిళ నగరంలోని ఓ కార్పొరేట్ హాస్పిటల్ నందు సాధారణ కాన్పు ద్వారా 3 కేజీల బరువున్న ఒక వంగ బిడ్డను ప్రసవించింది. ప్రసవం అనంతరం రెండవ రోజు హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యి ఆనందంగా ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే ఆ ఆనందం వారికి ఎంతోసేపు మిగల్లేదు. ఇంటికి వెళ్లిన 5వ రోజు నుంచి బిడ్డ ఆయాసంగా ఉండడం, డీహైడ్రేషన్‌కు గురికావడం, సుమారు 48 గంటల నుంచి మూత్రవిసర్జన చేయకపోవడంతో నగరంలోని మరో కార్పొరేట్ హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లడం జరిగింది. ఆక్కడి పురిటి పిల్లల వైద్యులు బాబుని పరీక్షించి చాలా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాడని, బ్రతకడం కష్టమని, వెంటనే నారాయణ హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లమని చెప్పడంతో ఆ దంపతులు బాబుని తీసుకుని నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది.

నారాయణ హాస్పిటల్‌లోని పురిటి పిల్లల వైద్య నిపుణులు డా॥ గోకుల్ కృష్ణన్ గారు ఆ బిడ్డను పురిటిపిల్లల అత్యవసర చికిత్సా విభాగంలో అడ్మిట్ చేసుకుని పరీక్షించగా బిడ్డ బరువు 2.2 కేజీ (పుట్టినప్పటి బరువు కంటే 25% తక్కువ) మరియు గత 68 గంటలుగా మూత్ర విసర్జన చేయలేదనే విషయాన్ని తెలుసుకుని వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించగా బ్లడ్ యూరియా 390mg/dl, సీరమ్ క్రియాటినిన్ 6.5 mg/dl గాను ఉండటాన్ని గుర్తించి వెంటనే మందులతో చికిత్సను ప్రారంభించారు. చికిత్స ప్రారంభించిన వారం రోజులలోనే బ్లడ్ యూరియా మరియు సీరమ్ క్రియాటినిన్ స్థాయిలను క్రింది విధంగా సాధారణ స్థితికి తీసుకొచ్చారు.

బిడ్డ ఆరోగ్య పరిస్థితి సాధారణ స్థితికి వచ్చి నిలకడగా ఉండడంతో డిశ్చార్జి చేశామని డా॥ గోకుల్ కృష్ణన్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా బాబు తల్లిదండ్రులు స్పందిస్తూ బిడ్డ పుట్టిన ఆనందం తమకు ఎంతో సేపు నిలువలేదని, పుట్టిన 5



రోజులలోనే మా బిడ్డ ప్రాణాపాయ స్థితికి వెళ్లడం మా కుటుంబాన్ని ఎంతో కలిచి వేసిందని, ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత మాకు ఉన్నప్పటికి, బిడ్డ ఆరోగ్య పరిస్థితి రీత్యా మాకు దక్కుతాడో లేదో అని చాలా మనోవేదన చెందామని, అయితే ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటి నియోనటాలజిస్ట్ డా॥ గోకుల్ కృష్ణన్ గారు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నారని తెలుసుకుని ఇక్కడకు రావడం జరిగిందని, ఆయన దేవుడిలా మా బిడ్డకు పునఃజన్మను ప్రసాదించారని, నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, అలాగే డా॥ గోకుల్ కృష్ణన్ గారికి తాము జీవితాంతం ఋణపడి ఉంటామని అన్నారు.

**కిడ్నీ రక్త పరీక్షలు**

| | అడ్మిట్ అయిన రోజు | 1వ రోజు | 2వ రోజు | 3వ రోజు | 4వ రోజు | 5వ రోజు | 6వ రోజు | 7వ రోజు |
|---|---|---|---|---|---|---|---|---|
| బ్లడ్ యూరియా | 390mg/dl | 388mg/dl | 320mg/dl | 216mg/dl | 189mg/dl | 76mg/dl | 70mg/dl | 12.7mg/dl |
| సీరమ్ క్రియాటినిన్ | 6.5mg/dl | 6.4mg/dl | 6.1mg/dl | 5.3mg/dl | 5.22mg/dl | 4.6mg/dl | 2.16mg/dl | 0.42mg/dl |
| | మూత్రవిసర్జన 48గం॥ లేదు | మూత్రవిసర్జన లేదు | 0.2 ml/kg/hr | 0.2 ml/kg/hr | 0.5 ml/kg/hr | 0.6 ml/kg/hr | 1.3 ml/kg/hr | 3.5 ml/kg/hr |

# అబ్బా పీడించే నొప్పి

## కండరాల నొప్పి

కండరాలలో క్రాంపింగ్ అనేది సాధారణ సమస్య. పిక్క కండరాలు స్క్వీజ్ చేసినట్లు విపరీతమైన భరించరాని నొప్పి ఉంటుంది.

**కారణాలు :** కండరాన్ని ఒకే పొజిషన్‌లో తరచూ ఉంచడము వలన, రక్తములో ఖనిజ లవణాలు తక్కువగా



ఉన్నా, ఎక్కువ ఎండలో ఉండిపోయి చెమటలు పట్టినా.... (లవణాలు కోల్పోవడం వలన), కండరాలను ఎక్కువ స్ట్రెస్‌కు గురిచేయడం వలన, వెరికోస్ వెయిన్స్, సయాటికా ఉన్నా, హీట్ క్రాంప్స్: ఎండ వేడిమి వల్ల శరీరంలోని సోడియం క్లోరైడ్ (ఉప్పు) వంటి లవణాలు కోల్పోవడం వల్ల కండరాలు పట్టేసినట్లుగా అవుతాయి. ఇలా కండరాలు పట్టేయడాన్ని హీట్ క్రాంప్స్ అంటారు. ఎండవేడిమి వల్ల కలిగే ప్రథమ సమస్యగా దీనిని గుర్తించవచ్చు.

**చికిత్స :** క్రాంప్స్ వస్తే విశ్రాంతి తీసుకోవాలి, నొప్పిగా ఉన్న కాలికి రెస్ట్ ఇవ్వాలి, ఐస్ అప్లై చేస్తే నొప్పి తగ్గుతుంది, క్రాంప్స్ ఉన్న ప్రదేశంలో మసాజ్ చేస్తే ఫలితం ఉంటుంది అయితే డాక్టరును సంప్రదించి వారి సూచన మేరకు చికిత్స తీసుకోవడం ఉత్తమం.



# వారిలో గ్రహణ శక్తిని పరిశీలించండి

# వినిపిస్తుందా.. లేదా...?

**పిలిచిన వెంటనే పలకకపోయినపుడు ముందు చిన్నారికి వినపబడుతుందో లేదో అన్న ఆలోచన రావాలి, కొంచెం పెద్ద పిల్లలైతే వినబడటం లేదని చెప్పగలుగుతారు. కానీ పసిపిల్లల్లో లోపాన్ని గ్రహించాల్సింది పెద్దవాళ్లే. ఇప్పుడు వినబడకపోతే భవిష్యత్తులో మాట్లాడలేరు కూడా. అందుకే ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో టీచర్లు, పిల్లల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.**



తెలుసుకుందాం..!



**డా॥ కె. రాహుల్**
సీనియర్ రెసిడెంట్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం

పిల్లల పెరుగుదల, మానసిక వికాసం, వినికిడి శక్తి, మాటలు నేర్చుకోవటం, మాట్లాడటం మొదలైనవన్నీ తల్లిదండ్రులపై ఆధారపడి ఉంటాయన్నది గుర్తుపెట్టుకోవాలి. ఏ



మాత్రం అనుమానం కలిగినా చెవిలో ఎటువంటి సమస్య లేదని నిర్ధారణ అయ్యేందుకు చెవి, వినికిడికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. శబ్దాన్ని గ్రహించే శక్తి కొరవడటాన్ని లేదా శబ్దాన్ని అసలు వినలేకపోవడాన్ని చెవుడు అంటారు. ఖచ్చితంగా ఈ కారణంగా చెవుడు వచ్చిందని అన్ని సందర్భాల్లోనూ చెప్పడం కష్టం. చిన్న పిల్లలుగా ఉన్నపుడు వారు వినగలిగిందే తిరిగి మాట్లాడగలుగుతారు. అమ్మమ్మ, తాతయ్య లాంటి వారు చెప్పే చిన్న చిన్న మాటలు చెప్పలేకపోతున్నారని గమనించకపోతే వారు మాటలు కూడా నేర్చుకోలేరు. ఎంత త్వరగా, ఎంత చిన్న వయసులో పిల్లలు వినటం లేదో వారి వినికిడి శక్తి ఎంత కొరవడిందో తెలుసుకుని వెంటనే వారికి వినబడేట్టు చేయడం వల్ల వారు మాట్లాడగలిగేట్టు చేయవచ్చు. వినికిడికి మాట్లాడటానికి అవినాభావ సంబంధం ఉంది. చిన్న పిల్లల్లో మాట్లాడటం రాని వయసులో వినికిడి లేదంటే వారికి మాట్లాడటం కూడా రాదు. అందువలన ఈ విషయం తల్లిదండ్రులు త్వరగా గ్రహించి ఈఎన్‌టి స్పెషలిస్టు ను కలసి వినికిడి పరీక్ష చేయించడం అవసరం.

## చెవుడు రకాలు :

శబ్దం లోపలికి చేరకపోవడం వల్ల వచ్చే చెవుడును కండక్టివ్ చెవుడు (కండక్టివ్ హియరింగ్ లాస్) అంటారు. కొన్నిసార్లు బయటి చెవి, చెవినాళం, మధ్యచెవి బాగానే ఉంటుంది. శబ్దం కూడా ప్రసారం అవుతుంటుంది. కానీ ఆ శబ్దాన్ని లోపలి చెవి వినికిడి నరం, మెదడు గ్రహించలేకపోవడం వల్ల చెవుడు వస్తుంది దీనిని నరం చెవుడు (సెన్సరీ న్యూరల్ హియరింగ్ లాస్) అంటారు.

## చిన్నారుల్లో చెవుడుకు కారణాలు :

కొందరిలో పుట్టుకతోనే తల్లి గర్భంలో ఉన్నపుడు వాడిన మందులు, ఇన్ఫెక్షన్లు, పిండం అభివృద్ధి చెందడంలో మార్పులు రావడం లాంటి కారణాల వల్ల లోపాలతో పుట్టవచ్చు. రుబెల్లా, టాక్సోప్లాస్మోసిస్, సైటోమెగాలో వైరస్, సిఫిలిస్ (తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే వ్యాధి), హెర్పిస్ సింప్లెక్స్, గవద బిళ్లలు, తట్టు, మెదడువాపు లాంటి ఇన్ఫెక్షన్లు, స్ట్రెప్టోమైసిన్, ఫ్రూసిమైడ్, జెంటామైసిన్ లాంటి మందులు, రేడియేషన్, అల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు, ప్రసవ సమయంలో హైపోక్సిమియా, హైపర్‌బిలిరూబినిమియా (తల్లిదండ్రుల రక్తం సరిపడని కారణంగా వచ్చే వ్యాధి), అతి తక్కువ బరువుతో పుట్టడం, తల, మెడ, చెవి సరిగ్గా ఉండాల్సిన రీతిలో లేనప్పుడు, కుటుంబంలో ఎవరికైనా చెవుడు ఉండటం, డౌన్స్ సిండ్రోమ్, గోల్డెన్ హార్స్ సిండ్రోమ్, పియరీ రాబిన్స్ సిండ్రోమ్ లాంటి జన్యుసంబంధ వ్యాధులు చెవుడుకు కారణాలు అవుతాయి. ఆస్టియో జెనిసిస్ ఇంపర్‌ఫెక్టా, ఆస్టియోస్క్లిరోసిస్ లాంటి ఎముకల వ్యాధి వలన చెవిలోని ఎముకల గొలుసులో కంపనాలు ఏర్పడవు, దాని వలన శబ్దం లోపలి చెవికి చేరదు. సెక్రిటరీ డైటిస్ మీడియా వల్ల మధ్యచెవిలో నీరు లేదా జిగురు లాంటి పదార్థం చేరుతుంది. శబ్ద ప్రకంపనాలు లోపలి చెవికి అందక సరిగ్గా వినపడదు. వెలుపలి చెవి లేదా మధ్యచెవిలో గానీ ఇన్ఫెక్షన్ వలన చీము చేరి రంధ్రం ఏర్పడుతుంది. తద్వారా వినికిడి శక్తి దెబ్బతింటుంది. చెవికి దెబ్బ తగిలినపుడుసాధారణంగా కర్ణభేరి పగిలిపోవడమో, ఎముకల గొలుసు అస్తవ్యస్తం కావడమో జరుగుతుంది. తల ఎముకలు చిట్లిపోవచ్చు. ఇలాంటప్పుడు వినికిడి పోతుంది. గింజలు, పూసలు, పుల్లలు లాంటివి పిల్లలు తెలియక చెవిలో పెట్టుకుంటారు దీనివలన కూడా వినికిడి పోయే ప్రమాదం ఉంది.

## పరిష్కారాలు :

వెలుపలి చెవి పూర్తిగా లేని పిల్లల్లో మధ్యచెవి, లోపలిచెవి సరిగ్గా పనిచేస్తుందో లేదో ముందుగా పరిశీలిస్తారు. అవి బాగానే ఉంటే ప్లాస్టిక్ సర్జన్, ఇ.ఎన్.టి సర్జన్ కలసి బయటి చెవిని, చెవి నాళాన్ని కృత్రిమ పదార్థాలతో గానీ, శరీరంలోని ఇతర పదార్థాలతోగానీ రూపొందించి శబ్దం మధ్య చెవికి అందేవిధంగా చేస్తారు. తద్వారా వినగలుగుతారు.

చెవిలో పెట్టుకునే గింజలు, పూసలు, పిన్నులు, దూది, స్పాంజి, పెన్సిల్ ముక్కలు, లేదా కీటకాలు చేరడం వల్ల వినికిడి తగ్గపోతూ ముందుగా కర్ణభేరికి అపాయం కలుగకుండా వాటిని బయటకు తీస్తారు. ఇలాంటప్పుడు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వినికిడి శక్తి మొత్తం పోవచ్చు. చెవిలో ఇన్ఫెక్షన్ చేరినపుడు సకాలంలో మందులు వేయడం, డ్రెస్సింగ్ చేయడం జరగాలి, కొన్నిసార్లు చెవిలో అదనంగా కండరాలు పెరుగుతాయి. వీటిని మైక్రోసర్జరీ ద్వారా తొలగిస్తే వినికిడి శక్తి వస్తుంది. ఆటోస్క్లిరోసిస్ లాంటి వ్యాధి వల్ల చెవిలోని ఎముకలు బిగుసుకుపోయినపుడు, చెవిలో రంధ్రం పడినప్పుడు కూడా మైక్రోసర్జరీ అవసరం అవుతుంది. మధ్యచెవిలో నీరు చేరితే ఆ ద్రవాన్ని కర్ణభేరి ఆపరేషన్ ద్వారా బయటకు తీసేస్తారు. ఆపరేషన్ తర్వాత మళ్లీ నీరు చేరే అవకాశం ఉంటుంది కాబట్టి కొంతకాలం వరకు కర్ణభేరిలో ఒకరకమైన బటన్‌ను ఉంచుతారు. దీనివల్ల మధ్యచెవిలో తయారయ్యే ద్రవం బయటకు వెళ్లిపోతుంది. దీన్ని మెరింగాటమీ, గ్రొమెట్ ఆపరేషన్ అంటారు. కొన్నిసార్లు ఈ సర్జరీ చేసినా చెవిలో ద్రవం తగ్గకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆ కారణాన్ని పరీక్షించి తదనుగుణమైన చికిత్స అందించాలి. మధ్యచెవిలో ద్రవం ఏర్పడటానికి యూస్టేషియన్ నాళానికి సంబంధించిన వ్యాధులు, ఎడినాయిడ్స్, ముక్కు వెనకాల ఉండే టాన్సిల్స్ లాంటి కండరాలు, సైనసైటిస్, టాన్సిల్స్, క్లెఫ్ పాలెట్ మొదలైనవి ముఖ్యమైన కారణాలు వీటన్నింటినీ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

వినికిడి లోపము వలన చెవిలో వచ్చు సముద్రపు హోరుకు టిన్నిటస్ రిట్రైనింగ్ థెరపి (TRT) అను ఫిజియోథెరపి ద్వారా పరిష్కారం కలదు.

చిన్న పిల్లలలో పుట్టుకతో వచ్చు వినికిడి లోపము (సెన్సరీ న్యూరల్ హియరింగ్ లాస్) ను కాక్లియర్ ఇంప్లాంట్ అను అధునాతన సర్జరీ ద్వారా సరిచేయవచ్చు. తద్వారా పిల్లలలో మాటలు నేర్పించుటకు వీలు కలుగుతుంది.

## ఎలా తెలుసుకోవాలి?

పుట్టగానే : పెద్దశబ్దం విన్నపుడు ఏడుస్తారు. 3నెలలు : శబ్దం విన్నపుడు కాళ్లూ, చేతులు ఆడిస్తూ ఆడుకునే పిల్లలు కదలిక లేకుండా ఆగిపోవడం లేదా కళ్లు మూసుకోవడం, భృకుటి ముడుచుకోవడం. 5 నెలలు: శబ్దం వచ్చిన వైపునకు కళ్లు తిప్పడం. 6 నెలలు: శబ్దం వచ్చిన వైపునకు తల తిప్పడం. 7-9 నెలలు: శబ్దం చేస్తే ఎటువైపు నుంచి వస్తుందో సరిగ్గా గుర్తించడం. 18 నెలలు: మనం అడిగే ప్రశ్నలు విని వాటికి సమాధానాలు ఇవ్వడం ఉదాహరణకు పిల్లి ఎక్కడ అంటే చేతితో చూపించడం ఇలా శబ్దం వచ్చినపుడు ఒక్కోవయసులో ఒక్కోలా స్పందిస్తారు. ఆ స్పందన సరిగ్గా ఉందా లేదా అన్న విషయాన్ని బట్టి వినికిడి శక్తిని అంచనా వేయవచ్చు. ఇవే కాకుండా విజువల్ రీఇన్‌ఫోర్సు మెంట్ టెస్టు, కండిషనింగ్ ఆడియో మెట్రీ, స్పీచ్ పరీక్షలు, ఇంపిడెన్స్ ఆడియోమెట్రీ, ఇవోక్ట్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా వినికిడి సామర్థ్యాన్ని నిర్ధారిస్తారు.



ఇన్‌స్పైరింగ్ న్యూరాలజిస్ట్ ఆఫ్ ది కంట్రీ అవార్డు అందుకుంటున్న డా॥ ఎస్.ఎస్. సంపత్ కుమార్ గారు (కుడివైపు నుండి 5వ వ్యక్తి)

# వైద్యసేవలో సుసంపన్నుడు...

## ప్రతిభతో జాతీయస్థాయి అవార్డు అందుకున్న న్యూరాలజీ నిపుణుడు

**ఢిల్లీలో ఎకనామిక్స్ టైమ్స్ మాగజైన్ గ్రూపు వారు జాతీయస్థాయిలో ప్రతిభావంతులైన న్యూరాలజిస్ట్ లను 18 మందిని గుర్తించి వారిని ఇన్‌స్పైరింగ్ న్యూరాలజిస్ట్ ఆఫ్ ది కంట్రీ అవార్డుతో డాక్టర్స్ డే -2019 సందర్భంగా సత్కరించారు.** దేశవ్యాప్తంగా 18 మంది న్యూరాలజిస్ట్‌లను గుర్తించగా అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ డా॥ ఎస్.ఎస్. సంపత్ కుమార్ గారికి మాత్రమే ఈ అరుదైన గౌరవం దక్కడం మనకు గర్వకారణం.

వృత్తిరీత్యా నైపుణ్యతను, బోధనను, పేషంట్ కేర్, అనుభవం తదితర అంశాలను పరిగణలోనికి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన ఈ ఇన్‌స్పైరింగ్ న్యూరాలజిస్ట్ ఆఫ్ ది కంట్రీ అవార్డును పాండిచ్చేరి గవర్నర్ కిరణ్‌బేడి గారు అందించారు. ఈ సందర్భంగా డా॥ ఎన్.ఎస్ సంపత్ కుమార్ గారిని నారాయణ వైద్య విద్యా సంస్థల సిబ్బంది మరియు యాజమాన్యం అభినందించారు.

## మెదడులో నీటిగడ్డ ఆపరేషన్

## శస్త్ర విజయం

# మెరుగైన ఆరోగ్యాన్నిచ్చారు ప్రాణాపాయం నుండి రక్షించారు



**డా॥ జి. విద్యాసాగర్**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**న్యూరో సర్జరీ విభాగం**
**నారాయణ హాస్పిటల్**

అనంతపురం జిల్లా, అనంతపురంకి చెందిన నందిని(25) అనే మహిళ తీవ్రమైన తలనొప్పి, వాంతులు, ఫిట్స్‌తో బాధపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న న్యూరో సర్జన్ డాక్టరు వద్ద సంప్రదించగా ఆయన సీటీస్కాన్ పరీక్ష నిర్వహించి తలలో నీటి గడ్డ ఉన్నదని నిర్ధారించి ఆపరేషన్ చేయవలెనని, ఆ నీటి గడ్డ మెదడులో అతి ముఖ్యమైన ప్రదేశం అయిన బ్రెయిన్ స్టెమ్ దగ్గర ఉన్నదని ఆపరేషన్ చేయుట అతి క్లిష్టమైనదని, ఆపరేషన్ చేయు సమయంలో ప్రాణాపాయం సంభవించవచ్చునని, కాళ్లు, చేతులు చచ్చుబడి పోవచ్చునని, ఆపరేషన్‌కు సుమారు పది లక్షల వరకూ ఖర్చు అవుతుందని, ఆపరేషన్ చేయించుకునేందుకు చెన్నై, బెంగుళూరు వంటి మహానగరాలకు వెళ్లడం ఉత్తమమని సలహా ఇవ్వడంతో ఆ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో తమ పరిస్థితిని తమ సన్నిహితులతో చెప్పగా వారు ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు నారాయణ హాస్పిటల్‌లో చేస్తున్నారని చెప్పడంతో వారి సలహా మేరకు నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది.

నారాయణ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగంలోని డా॥ జి. విద్యాసాగర్ గారిని సంప్రదించారు. డాక్టరు గారు ఆమెను పరీక్షించి, ఆపరేషన్ చేయవలెనని, ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్‌ను ఉచితంగా నిర్వహిస్తామని తెలుపడంతో అందుకు వారు అంగీకరించడంగా డాక్టరు గారు అత్యాధునిక పరికరాల (Neuro Navigation, Neuro Endoscopy) ద్వారా విజయవంతంగా శస్త్రచికిత్సను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ జి. విద్యాసాగర్ గారు మాట్లాడుతూ నందినికి మెదడులో ఏర్పడిన నీటిగడ్డ అతి ముఖ్యమైన ప్రదేశంలో (బ్రెయన్ స్టెమ్) ఉన్నందున శస్త్రచికిత్స నిర్వహణ చాలా క్లిష్టతరమైనదని, అయితే నారాయణ హాస్పిటల్‌లో అత్యంత అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నందున గడ్డ ఉన్న ప్రదేశాన్ని ఖచ్చితంగా గుర్తించి ఖచ్చితమైన చికిత్స అందించగలిగామని, అలాగే ఖరీదైన ఈ శస్త్రచికిత్సను పేషంట్‌కు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా చేశామని తెలిపారు. అలాగే ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేయడంలో తమ సహకారాన్ని అందించిన మత్తు వైద్య నిపుణులకు, అత్యంత అధునాతన పరికరాలను తమకు అందుబాటులో ఉంచి సహకరిస్తున్న యాజమాన్యానికి మరియు నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సతీష్ గారికి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| **పేరు** | : | **డా॥ ఎం. గణేష్ కుమార్ రెడ్డి** |
| **స్వస్థలం** | : | కడప |
| **ఎంబీబీఎస్** | : | జె.జె.ఎం. మెడికల్ కాలేజి, రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, దావణగిరి,కర్ణాటక (2001–2006) |
| **ఎం.ఎస్(ఆర్థో)** | : | డా॥ డి.వై పాటిల్ మెడికల్ కాలేజి, పూణే (2008–2011) |
| **శిక్షణ** | : | ఫెలోషిప్ ఇన్ ఆర్థోస్కోపి (2012) HOSMAT, బెంగుళూరు.<br>ఫెలోషిప్ ఇన్ ఆర్థోస్కోపి (2013) IGICH, బెంగుళూరు.<br>ఫెలోషిప్ ఇన్ ఆర్థోప్లాస్టీ & ఆర్థోస్కోపి, సంచేటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ & రిహాబిలేషన్ & రీసెర్చ్, పూణే |
| **అనుభవం** | : | బర్డ్ (టి) హాస్పిటల్, తిరుపతి, 2011 – 2012<br>ఆర్థోపెడిక్స్ విభాగంలో ఎస్.ఆర్ ఇందిరగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్, బెంగుళూరు లో 2013 |
| **ప్రస్తుతం** | : | నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని ఆర్థోపెడిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. |
| **ఆసక్తి** | : | Knee, Shoulder, Ankle – ఆర్థోస్కోపి.<br>ప్రైమరీ & రివిజన్ – Knee, Hip, Shoulder Orthoplasti (జాయింట్ రీప్లేస్‌మెంట్)<br>కాంప్లెక్స్ ట్రామా, పెల్విస్ ఎసిటాబ్యులర్ ఫ్రాక్చర్స్ పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్. |
| **ప్రచురణ** | : | పలు అంతర్జాతీయ, జాతీయ స్థాయి పత్రికల ప్రచురణ |
| **ప్రసంగం** | : | పలు జాతీయ, రాష్ట్రీయ సదస్సులలో |
| **సభ్యత్వం** | : | IOA (ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్)<br>OSSAP (ఆంధ్రప్రదేశ్ ఆర్థోపెడిక్ అసోసియేషన్)<br>IAA (ఇండియన్ ఆర్థోప్లాస్టీ అసోసియేషన్)<br>IAS (ఇండియన్ ఆర్థోస్కోపి అసోసియేషన్)<br>SICOT, AO. Faculty member for IAS |
| **నినాదం** | : | LIFE IS MOVEMENT - MOVEMENT IS LIFE |

## పెద్దప్రేగు శస్త్రచికిత్స జరిగింది

# అధునాతనంగా...













**డా॥ మహీధర్ రెడ్డి**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**జనరల్ సర్జరీ విభాగం**
**నారాయణ హాస్పిటల్**

నెల్లూరు పరిసర ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు(16), అనే యువకుడు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ నారాయణ హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ విభాగానికి రావడం జరిగింది. ఎమర్జెన్సీ విభాగంలోని వైద్యులు అతనిని పరీక్షించి, తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న కారణంగా జనరల్ సర్జరీ విభాగంలోని డా॥ మహీధర్ రెడ్డి గారికి తెలియజేశారు. డాక్టరు గారు అతనికి అవసరమైన ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, రక్తపరీక్షలు నిర్వహించి, పెద్దప్రేగు మడతపడి (SIGMOID VOLVULUS) ఉందని నిర్ధారించి, అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అందుకు వారు అంగీకరించడంతో వెంటనే అతనికి శస్త్రచికిత్స నిర్వహించారు. చికిత్సలో భాగంగా మడతపడి కుళ్లిన పెద్ద ప్రేగును తొలగించి, మల మార్గమును, పొట్ట పై భాగమున అమర్చారు. శస్త్రచికిత్స అనంతరం శ్రీనివాసుల ఆరోగ్యం మెరుగు పడడంతో డిశ్చార్జి చేశారు. రెండు నెలల తరువాత మల ద్వారమును తిరిగి సరయైన మార్గములో అమర్చేందుకు శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇందులో భాగంగా సాధారణంగా చేతితో కుట్లు వేసే పద్ధతికి భిన్నంగా అత్యాధునిక పద్ధతి ద్వారా ఆధునిక పరికరం సహాయంతో (CIRCULAR STAPLER) ప్రేగును తిరిగి సరియైన మార్గములో అతికించి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డా॥ మహీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ అధునాతన పద్ధతి ద్వారా శస్త్రచికిత్సను నిర్వహించడం వలన శస్త్రచికిత్సకు పట్టే సమయం తగ్గడమే కాకుండా, అత్యంత అధునాతన పరికరాలు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నందున అతి కష్టతరమైన ఈ శస్త్ర చికిత్సను సులభంగా మరియు ఖచ్చితంగా మల ద్వారమును అతికించుటకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తద్వారా శస్త్రచికిత్స వలన వచ్చే ఇబ్బందులు (Complications) తగ్గించడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగకరమైనదని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం పేషంట్‌ను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి తిరిగి అతను ఎటువంటి ఇబ్బందులు లేకుండా మల ద్వారము ద్వారా విసర్జిన చేస్తూ, ఎటువంటి ఇబ్బందు లు లేకుండా పూర్తిగా కోలుకో వడంతో హాస్పిటల్ నుండి డిశ్చార్జి చేశామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఇటువంటి క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను చేసేందుకు అత్యంత అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచి సహకరిస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి, మరియు నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ కుమార్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎన్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న సరికొత్త విధానాలను అవలంభించేందుకు అనుగుణంగా అత్యంత అధునాతన పరికరాలను తమకు అందిస్తూ, సహకరిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, క్లిష్టతరమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డా॥ మహీధర్ రెడ్డి మరియు వారి బృందాన్ని ఆయన అభినందించారు.

ప్రశ్న - సమాధానం

# హెర్నియా లక్షణాలు నివారణ పద్ధతులు



డా॥ కె. సుహాస్ చైతన్య
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ సర్జరీ విభాగం

**ప్ర : హెర్నియా అంటే ఏమిటి ?**

జ : మన శరీరములో వివిధ భాగాలు నిర్దిష్ట స్థానాలలో స్థిరముగా ఉండేలా చూసేవి కండరాలు. గజ్జల్లో గానీ, ఉదరంలో గానీ కండరాలు బలహీనపడినప్పుడు కడుపులోని కొవ్వు, ప్రేగులు వాటిగుండా బయటకు రావడానికి ప్రయత్నిస్తాయి. అప్పుడు బయటికి కనబడే "ఉబ్బు"ను గిలక లేదా హెర్నియా అంటారు. ఇది ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఉన్న వారికి ఆ ప్రాంతంలోని అవయవం లేదా కణజాలం ఉబ్బినట్టు కనిపిస్తుంది. అలాంటప్పుడు వెంటనే డాక్టరును సంప్రదించాలి. మొదట్లో నొప్పి ఉన్నట్లు అనిపించకపోయినా ఆ తర్వాత సమస్య మరింత జటిలమవుతుంది. ఈ విషయాన్ని గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించాలి.

**ప్ర : ఈ హెర్నియా లో ఏమైనా రకాలు ఉన్నాయా ?**

జ : గజ్జల్లో వచ్చే హెర్నియా (Inguinal Hernia), తొడ లోపలి భాగంలో వచ్చే హెర్నియా (Femoral Hernia), ఉదర పై భాగంలో వచ్చే హెర్నియా (Eigasric Hernia, Umbilical Hernia, Para-Umbilical Hernia), శస్త్రచికిత్స అయిన తరువాత, కొంత కాలనికి శస్త్రచికిత్స జరిగిన చోట ఏర్పడే హెర్నియా (Postoperative Incisional Hernia)

**ప్ర : ఈ హెర్నియా వ్యాధి లక్షణాలు ఏమిటి ?**

జ : దగ్గినపుడు, బరువులను ఎత్తినపుడు "ఉబ్బు" కనబడుతుంది. చేతితో ఒత్తితే ఉబ్బు తిరిగి లోపలికి వెళ్లిపోవచ్చు. ఒక్కోసారి కడుపులోని ప్రేగులు అక్కడే చిక్కుకుని తిరగి కడుపు లోనికి వెళ్లకపోవచ్చు. అప్పుడు రోగికి తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు మొదలవవచ్చు. దీనిని Strangulated Hernia అంటారు. ఇది ఎమర్జెన్సీ త్వరగా ఆపరేషన్ చేయకపోతే రోగికి ప్రాణాపాయం కలగవచ్చు.

**ప్ర : ఈ హెర్నియా వ్యాధి ఎక్కువగా ఎవరికి వచ్చే అవకాశం ఉంది ?**

జ : 1. ఎక్కువగా బరువులు ఎత్తే వారిలో – వృత్తిరీత్యా కూలీలు, హమాలీలు, రైతులు వగైరా, 2. మద్యపానం చేసేవారిలో కొందరికి కండరాలు పలచబడతాయి. 3. వృద్ధుల్లో, 4. ఊబకాయం గల వారికి 5. పుట్టుకతోనే కొందరికి కండరాలు బలహీనంగా ఉండొచ్చు అటువంటి వారికి, 6. ఆపరేషన్ చేయించుకున్న వారిలో ముఖ్యంగా Cessarian, Tubectomy, Appendicectomy మొదలైనవి (అంటే ప్రతి ఒక్కరికి రావాలని ఏమీలేదు)

**ప్ర : ఈ హెర్నియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమిటి ?**

జ : వైద్యులు కళ్లతో చూసి, చేతితో పరీక్షించి నిర్ధారణ చేస్తారు. సాధారణంగా బొడ్డు దగ్గర లేదా పొత్తి కడుపు దిగువన మర్మావయవాల ప్రాంతంలో వస్తుంది. ఆపరేషన్ జరిగిన ప్రాంతంలో కూడా రావచ్చు. చర్మం కింద వాపులా కనిపిస్తుంది. దగ్గినపుడు, బరువులు ఎత్తినపుడు మల మూత్ర విసర్జన సమయాల్లో ఆ వాపు మరింత స్పష్టంగా తెలుస్తుంది.

**ప్ర : హెర్నియా ఏర్పడిన తరువాత ఏం జరుగుతుంది ?**

జ : హెర్నియా ఏర్పడితే దాన్ని తొలగించేందుకు ఆపరేషన్ మినహా మరో మార్గం లేదు. హెర్నియా ఏదీ దానంతటదే తగ్గదు. కాలం గడుస్తున్న కొద్దీ మానిపోదు. ఏ రకం హెర్నియా అయినా తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది ఇతరత్రా తీవ్ర సమస్యలు తలెత్తవచ్చు.



**ప్ర : హెర్నియాతో ఎలాంటి సమస్యలు రావచ్చు?**

జ : నిరంతరాయంగా తీవ్రమైన నొప్పి, వాపు ఉండవచ్చు ఇవన్నీ ఆందోళన కలిగించే అంశాలే.

**ప్ర : హెర్నియాను నయం చేయడమెలా ?**

జ : లోకల్ అనస్థీషియా ఇచ్చి మూడు, నాలుగు అంగుళాల గాటు చేయడం ద్వారా సర్జరీ చేస్తారు. పేషంట్ 4–5 రోజుల్లో ఇంటికి వెళ్లవచ్చు. ల్యాప్రోస్కోపి ద్వారా కూడా ఇది చేయవచ్చు. దీనికి జనరల్ అనస్థీషియా ఇవ్వాల్సి ఉంటుంది. పేషంట్ మరుసటి రోజే ఇంటికి వెళ్లవచ్చు.

**ప్ర : హెర్నియా సర్జరీతో ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా ?**

జ : హెర్నియా కూడా ఇతర సాధారణ ఆపరేషన్ లాంటిదే దీనిలో వాటిల్లే సమస్యలు మాత్రం చాలా తక్కువ మరీ ముఖ్యంగా లోకల్ అనస్థీషియా ఇచ్చి చేసినపుడు.

# క్యాటరాక్ట్‌పై అవగాహన



డా॥ పి. రమ్యదీప్తి
అసోసియేట్ ప్రొఫెసర్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం

**ప్ర : క్యాటరాక్ట్ అంటే ఏమిటి ?**

జ : కంటిలో ఒక లెన్సు ఉంది .. రాను రాను ఈ లెన్సు పారదర్శకత్వాన్ని కోల్పోతుంది. చూపు మందగిస్తుంది ఈ దశను క్యాటరాక్ట్ అంటారు.

**ప్ర : క్యాటరాక్ట్ వచ్చిన వారిలో ఎటువంటి లక్షణాలు కనిపిస్తాయి ?**

జ : రాను రాను నొప్పి లేకుండా కంటి చూపు తగ్గుతుంది. దగ్గర దూర చూపులో వ్యత్యాసం దుర్లభం. రంగులు గుర్తు పట్టడంలో కష్టం, ఒకే దృశ్యం రెండుగా కనబటం, కంటిపాప రంగుమారి తెల్లపడటం, మబ్బుమబ్బుగా ఉండటం.

**ప్ర : క్యాటరాక్ట్ తగ్గటానికి మందులు ఏమైనా ఉన్నాయా ?**

జ : వాస్తవానికి శుక్లాలను కరిగించే ప్రామాణికమైన మందులేం లేవు. దీనికి ఆపరేషన్ ఒక్కటే ఉత్తమ మార్గం. కొందరు యాంటీ క్యాటరాక్ట్ చుక్కలు వాడుతుంటారు గానీ వీటితో ఉపయోగం ఉన్నట్టు శాస్త్రీయమైన ఆధారలేం లేవు. పైగా ఈ మందులు చాలా ఖరీదైనవి. వీటిని ఏళ్ల తరబడి వాడినా ఏ ప్రయోజనము ఉండకపోవచ్చు. కాబట్టి పనిచేస్తాయో లేదో తెలీని ఈ మందులతో సమయాన్ని వృధా చేసుకునే కంటే ఆపరేషన్ చేయించుకోవడం ఉత్తమం.



**ప్ర : ఆపరేషన్ ఎప్పుడు మంచిది ?**

జ : శుక్లం ముదిరే వరకూ వేచి ఉండాలన్నది ఒకప్పటి పాతకాలపు ధోరణి. 15–20 ఏళ్ల క్రితం శుక్లాల ఆపరేషన్ చాలా నాటుగా చేసేవాళ్లు (ఇప్పటికి కొన్ని మారుమూల ప్రాంతాలలో ఇలాగే చేస్తున్నారు) వీటితో దుష్ప్రభావాలు తలెత్తి చూపు మొత్తం పోయే అవకాశం ఎక్కువ. అందుకే డాక్టర్లు శుక్లం బాగా ముదిరిపోయినపుడు ఎలాగో ఏమీ కనబడదు కాబట్టి.. ఆ సమయంలో సర్జరీ చేస్తే ఫలితం ఉన్నా,లేకున్నా నష్టం ఉండదని భావించేవారు. కానీ ఇప్పుడు అత్యాధునికమైన సర్జరీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి కాబట్టి ఈ రోజుల్లో శుక్లాలు ముదిరే వరకూ ఎదురు చూడాల్సిన పని అస్సలు లేనే లేదు. శుక్లాల కారణంగా రోగి దైనందిన జీవితంలో ఎప్పుడు ఇబ్బందికరంగా తయారవుతుంటే అప్పుడే సర్జరీ చేయించుకోవచ్చు. తొలిదశలో కూడా చేయించుకోవచ్చు.

**ప్ర : మధుమేహం, హైబీపి ఉన్న వారు ఈ సర్జరీ చేయించుకోవచ్చా ?**

జ : సర్జరీకి ముందు మధుమేహం, హైబీపి ఉంటే సర్జరీకి వెళ్లే ముందు వాటిని నియంత్రించుకోవడం చాలా అవసరం. లేకపోతే అధిక రక్తపోటు వలన కంటిలో రక్తస్రావం అవుతుంది. మధుమేహం ఎక్కువగా ఉన్నపుడు ఇన్ఫెక్షన్లు వస్తే వాటిని నియంత్రించడం కష్టం. అలాగే రక్తాన్ని పల్చగా చేసే ఆస్పిరిన్ తరహా మందులు వాడుకుంటూ ఉంటే.. వాటిని తప్పనిసరిగా ఆపరేషన్‌కు రెండు మూడు రోజుల ముందు నుంచీ మానెయ్యాలి.

# బి.పి. ఉందాండీ...? ఇవి గమనించండి...



డా॥ యు. గంగారాం
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం

1. పౌష్టికాహారము మరియు కొవ్వు, ఉప్పు తక్కువగా ఉండే ఆహారము తీసుకోవాలి.
2. ఒకరోజులో ఒక చెంచాడు కంటే తక్కువ ఉప్పును వాడాలి.
3. ప్యాక్ చేసిన ఆహారము, ఊరగాయలు, అప్పడాలు, నూనె పచ్చళ్లు తినరాదు.
4. చేపలు, పప్పులు, ఆలివ్ ఆయిల్ మరియు ఆవనూనెతో చేసిన పదార్ధము తీసుకోండి.
5. మాంసము, పాల ఉత్పత్తులు, పన్నీరు, వెన్న, జున్ను పరిమితంగా తీసుకోండి.
6. కేకులు, పేస్టీలు, ప్యాక్ చేసిన బేకరీ పదార్థాలు తీసుకోకూడదు.
7. ప్రతిరోజూ 30 నిమిషాల వ్యాయామం చేయండి. ఒత్తిడి తగ్గేందుకు ధ్యానం, యోగా చేయండి.
8. నవ్వుతూ జీవితాన్ని గడపండి.... మూడీగా ఉండకూడదు.
9. క్రమం తప్పకుండా బి.పి మాత్రలు వాడుతూ ఉండాలి.
10. సుమారు 7–8 గంటలు నిద్రపోవాలి, పగలు ఒక గంట నిద్రపోతే మంచిది.
11. ప్రతి నెలా డాక్టరును సంప్రదించి బి.పి తెలుసుకుంటూ ఉండాలి, ఎలక్ట్రానిక్ బి.పి మిషన్‌లు వాడవద్దు.
12. ఆహారంలో ఆకుకూరలు, కాయగూరలు, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండాలి.
13. వారానికి కనీసం 2–3 మల్టీ విటమిన్ మాత్రలు వాడాలి.
14. కంప్యూటర్ పై పనిచేసే వారు ప్రతి గంటకి 5 నిమిషాలు లేచి నడిచి రిలాక్స్ అవ్వాలి.
15. స్థూలకాయము ఉన్న వారు కొవ్వును తగ్గించే మందులు డాక్టరు సలహా మేరకు వాడాలి.



## స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!

అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!

ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

72888 89696

నారాయణ ఎమర్జెన్సీ 24/7 కేర్

# నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
* ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
* 24 గంటలు ఫార్మసీ సేవలు
* ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

## Day Clinics (9 am to 9 pm)



డా॥ బాసం వేణుగోపాల్
M.B.B.S., M.D., D.M (Neuro)
కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్



డా॥ మహేష్
MBBS , MD (General Medicine)
జనరల్ ఫిజీషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు



డా॥ షేక్ షంషీర్
MBBS, MS (ENT Surgeon)
చెవి, ముక్కు & గొంతు వ్యాధి నిపుణులు



డా॥ సి. ప్రేమ్ దీప్
MBBS,MD (Chest)
ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు & స్లీప్ స్పెషలిస్ట్



డా॥ లక్ష్మయ్య
BDS, MDS
ప్రోస్టోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్



నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్

**నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్**

16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689

## పాఠకులకు...
## వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్స్‌యాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

**సి.హెచ్. భాస్కర్ రెడ్డి**
అసోసియేట్ ఎడిటర్,
వైద్య నారాయణం
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com

## NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

# నారాయణ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాలెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

## హాస్పిటల్‌లోని విభాగాలు

### సూపర్ స్పెషాలిటీలు

* గుండె సంబంధిత వ్యాధుల విభాగం
* గుండె శస్త్రచికిత్సల విభాగం
* మెదడు నరాల చికిత్సల విభాగం
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
* కిడ్నీ వ్యాధుల విభాగం
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
* ఎండో క్రైనాలజి విభాగం
* ఉదరకోశ వ్యాధుల విభాగం
* ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
* ప్లాస్టిక్ సర్జరి విభాగం
* నియోనెటాలజి విభాగం

### స్పెషాలిటీలు

* జనరల్ మెడిసిన్ విభాగం
* జనరల్ సర్జరీ విభాగం
* కీళ్ళు, ఎముకల విభాగం
* యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
* చిన్నపిల్లల వ్యాధుల విభాగం
* కంటి వ్యాధుల విభాగం
* శ్వాసకోశవ్యాధుల విభాగం
* చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
* చర్మవ్యాధుల విభాగం
* మానసిక వ్యాధుల విభాగం
* దంత వ్యాధుల విభాగం
* రేడియాలజి విభాగం
* అనస్థీషియా విభాగం

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)